క్లుప్తంగా

నగదు అందజేత



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం హనుమాన్ నగర్‌లోని శ్రీవీరాంజనేస్వామి ఆలయ అభివృద్ధి పనులకు కాటారంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గుండేటి లిల్లేష్ రూ.50వేలను విరాళంగా ఆలయ అర్చకుడు మాడుగుల బాపుశర్మకు మంగళవారం అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.

మండల అధ్యక్షుడిగా ప్రవీణ్



భూపాలపల్లి రూరల్: తెలంగాణ మున్నూరుకాపు సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నాయిని ప్రవీణ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

కమిటీ ఎన్నిక



వాజేడు: మండల ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమిడి ఓంకార్, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ల నర్సింహరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాజేడు, వెంకటాపురం(కె) మండలాల ఇన్‌చార్జ్‌లుగా తలండి రమేష్, చిట్యాల సాగర్ ఎన్నికయ్యారు.

పేదలకు పసుపు పంపిణీ



వాజేడు: మండలంలోని ఘణపురంలో మంగళవారం పేద కుటుంబాల వారికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పసుపు పంపిణీ చేశారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆదేశాల మేరకు 65 కుటుంబాల వారికి ఒక్కొక్కరికీ కేజీ చొప్పున పసుపును అందజేశారు. పసుపు అందించిన వారిలో మండల కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్ రమాదేవి, వెమ్కటాపురం(కె) కోఆర్డినేటర్ హనుమంతు ఉన్నారు.

నియామకం

మల్హర్: ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రం తాడిచర్ల గ్రామానికి చెందిన కేసారపు నరేష్ నియమితులయ్యారు. హనుమకొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మంగళవారం ప్రకటించినట్లు కేసారపు నరేష్ తెలిపారు. తన నియమాకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణకు, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్‌లకు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా రహదారి



జూకల్ పాత టాకీస్ వద్ద దెబ్బతిన్న రోడ్డు



తిర్మలాపూర్ వద్ద..

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: మండలంలోని జూకల్ శివారు పాత టాకీస్ వద్ద తారు రోడ్డు అధ్వానంగా ఉంది. నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డు వెంట వెళ్తుంటాయి. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో చిట్యాల నుంచి రేగొండ వరకు రూ.లక్షలాది వెచ్చించి ఈ రోడ్డుకు అధికారుల పర్యవేక్షణలో, కాంట్రాక్టర్లు మరమ్మతులు చేశారు. కానీ తిర్మలాపూర్, చిటాగ్యల, చల్లగరిగ గ్రామాల మధ్యలో అక్కడక్కడ కొంత మేరకు నామామంత్రంగానే మరమ్మతు చేశారు. కొన్ని ప్రదేశాల్లో అట్లాగే వదివేశారు. దీంతో వాహనాదారులు స్పీడ్‌గా వచ్చి రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

ఫలితాల కోసం ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు



ఫలితాలను వీక్షిస్తున్న ప్రజలు

భూపాలపల్లి రూరల్: పార్లమెంటు ఎన్నికల ఫలితాలను వీక్షించడానికి కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు మంగళవారం జిల్లాకేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంటర్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటుచేశారు. అధికారులు ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంపై భూపాలపల్లి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. టెంట్లు, కుర్చీలు, తాగునీరు, అత్యవసర మెడిసిన్ అందుబాటులో ఉంచినట్లు డీపీఆర్ఓ శీలం శ్రీనివాస్ తెలిపారు.

ఇంటిపై కూలిన చెట్టు



ఇంటిపై పడిన చెట్టు

వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామంలోని సోడె కృష్ణ ఇంటిపై మంగళవారం చింత చెట్టు కూలింది. సాయంత్రం ఉధృతంగా వీచిన గాలికి చెట్టు పడటంతో ఇల్లు పాక్షికంగా దెబ్బ తిన్నది. చెట్టు కూలి పడే సమయంలో ఇంట్లో నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎవరికి ఏ ప్రమాదం జరుగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సుమారుగా రూ.30 వేల ఆస్తి నష్టం వాటిల్లింది.

పిడుగుపాటుకు ఇద్దరి మృతి



మల్హర్‌రావు (ఫైల్)



పద్మ మృతదేహం

మల్హర్/పలిమెల: జిల్లాలో మంగళవారం వేర్వేరు చోట్ల పిడుగుపాటుతో ఇద్దరు చనిపోయారు. మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన మల్హర్‌రావు (52) అనే రైతు సాయంత్రం సమయంలో మానేరు శివారులోని తన ఆయిల్‌పామ్‌ను పరిశీలించడానికి వెళ్లారు. ఆ సమయంలో ఉరుములు, మెరుపులతో వర్షం ప్రారంభమైంది. అతనికి సమీపంలో భారీ శబ్ధంతో పిడుగుపడడంతో మల్హర్‌రావు అక్కడికక్కడే మృతిచెందాడు. మల్హర్ రావుకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. పలిమెల మండలం నీలంపల్లి గ్రామానికి చెందిన వాసం పద్మ (45) గోదావరి నదికి వెళ్లిన క్రమంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం మొదలైంది. దీంతో భారీ శబ్ధంతో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలి భర్త గతంలో మరణించారు. ఆమె ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డుపై పడిన చెట్టు తొలగింపు



మహాముత్తారం: మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో కనుకునూర్ నుంచి ముకునూర్ వెళ్లే ప్రధాన రహదారిలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంలో మంగళవారం 'సాక్షి'లో రోడ్డుపై పడిన చెట్టును తొలగించరా అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ డోజర్‌తో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించి వాహనదారులకు రవాణా సౌకర్యం కల్పించారు. దీంతో 'సాక్షి'కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

మహిళ ఆత్మహత్య



లక్ష్మి మృతదేహం

కాటారం: కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిన ఘటన కాటారం మండలం శంకరాంపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మడిపల్లి లక్ష్మి(50) కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుంది. ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందినప్పటికీ కడుపునొప్పి తగ్గలేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉన్నత వైద్యం చేయించుకునే స్తోమత లేక లక్ష్మి కాలం వెల్లదీస్తూ వచ్చింది. ఇదే క్రమంలో కడుపు నొప్పి తీవ్రం కావడంతో సోమవారం తెల్లవారుజామున ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం లక్ష్మి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త నర్సయ్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. భర్త నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

11న జెడ్పీ సర్వసభ్య సమావేశం

భూపాలపల్లి రూరల్: ఈ నెల 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ జెడ్పీ సీఈఓ నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

విద్యుత్ సమస్యలపై సంప్రదించండి

భూపాలపల్లి రూరల్: జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వారి సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డీఈ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ఫోన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డీఈ తెలిపారు.

మండలం	ఎఫ్ఓసీ నంబర్	ఏఈ నంబర్
భూపాలపల్లి టౌన్	9491075022	9440811322
భూపాలపల్లి రూరల్	7901097177	7901092684
గణపురం	8985185182	9440814858
రేగొండ	9491075027	9440814863
చిట్యాల	9491075023	9440814865
మొగుళ్లపల్లి	7382633920	9440814864
టేకుమట్ల	8331011371	9440908200
కాటారం	9491075225	9440811495
మల్హర్	9491075227	9440811493
మహదేవ్‌పూర్	9491075229	9440811496
మహాముత్తారం	8333923831	7901678238
పలిమెల	7013883270	7901678237

గాలివాన బీభత్సం



పలిమెల: పారుతున్న వర్షపు నీరు



చిన్నతూండ్ల గ్రామంలో విరిగిన ఇంటిరేకులు

మల్హర్: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన వర్షంతో పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయి. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోయింది. చిన్నతూండ్ల గ్రామానికి చెందిన నక్క లక్ష్మయ్యకు చెందిన ఇంటిరేకులు విరిగిపోయాయి. మల్లారం శివారులో ఇంటిరేకులు లేచిపోయాయి. గాలివాన దుమారంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

పొంగిపొర్లిన వాగులు

పలిమెల: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. దీంతో గ్రామాల్లోకి వరద నీరు చేరింది. ఒ క్కసారి కురిసిన భారీ వర్షంతో వరద నీరు గ్రామాల్లోకి చేరడంతో కాస్త ఇబ్బందులు పడ్డారు.



మల్హర్: మల్లారంలో విరిగి కింద పడిన విద్యుత్ స్తంభం



మల్హర్: మల్లారం శివారులోని ఎగిరిపోయిన రేకులు

డాక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్: జిల్లాలోని పోస్టల్‌శాఖ నుంచి ఫిర్యాదులు ఉంటే ఈనెల 28వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే డాక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు జిల్లా పోస్టల్ అధికారి మంగళవారం ప్రకటనలో ఒక పేర్కొన్నారు. ఫిర్యాదులు చేయాల్సిన వారు పోస్టు కవర్‌లో శ్రీకాంత్ అసిస్టెంట్ డైరెక్టర్ (స్టాఫ్ అండ్ విజిలెన్స్) పోస్టు మాస్టర్ జనరల్, హైదరాబాద్, రీజియన్ హైదరాబాద్ 500001 అడ్రస్‌కు పంపించాలని కోరారు.

పెద్దపల్లి హస్తగతం



విజయోత్సవంలో ఎంపీగా గెలిచిన వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు ద్దం వివేక్, మక్కాన్‌సింగ్ ఠాకూర్, విజయరమణారావు తదితరులు

అభ్యర్థులు సాధించిన ఓట్లు

కాంగ్రెస్ – గడ్డం వంశీకృష్ణ	4,75,587
బీజేపీ – గోమాసె శ్రీనివాస్	3,44,223
బీఆర్ఎస్ – కొప్పుల ఈశ్వర్	1,93,356

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

నన్ను నమ్మి ఓటు వేసిన పెద్దపల్లి ఎంపీగా గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటా. వారి నమ్మకాన్ని వమ్ముచేయను. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తల సహకారంతోనే విజయం సాధించా.

– గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ ఎంపీ విజేత

ప్రతీ రౌండ్‌లోనూ కాంగ్రెస్‌దే ఆధిక్యం

- రాష్ట్రంలోనే అతిచిన్న వయసున్న ఎంపీగా 'గడ్డం'
- తొలిసారి పార్లమెంట్‌లో అడుగు పెట్టనున్న వంశీకృష్ణ



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వంశీకృష్ణ

సాక్షి, పెద్దపల్లి: కార్మికక్షేత్రమైన పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో హస్తం హవా కొనసాగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో వీచిన కాంగ్రెస్ గాలి.. పార్లమెంట్‌లోనూ కొనసాగింది. కాకా(దివంగత మాజీ ఎంపీ జి.వెంకటస్వామి) ఫ్యామిలీ నుంచి వచ్చిన మూడో తరం యువనేత గడ్డం వంశీకృష్ణ తొలిసారి ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారు. బీజేపీకి అనూహ్యంగా సైలెంట్ ఓటింగ్ పెరగడంతో పోలింగ్ తర్వాత ఎవరు గెలుస్తారోననే ఉత్కంఠకు తెరపడింది.

తొలిరౌండ్ నుంచే ఆధిక్యం..

తొలిరౌండ్ నుంచే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బీజేపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్‌పై స్పష్టమైన అధిక్యం ప్రదర్శిస్తూ వచ్చారు. ఆదినుంచి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ కంచుకోటగా ఉండడం, దీనిపరిధిలో ఏడు అసెంబ్లీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండడంతోపాటు కాకా ఫ్యామిలీకి నియోజకవర్గంలో అనుచరులు, పరిచయాలు ఉండడం కలిసి రావడంతో వంశీకృష్ణ 1,31,364 ఓట్ల మెజారిటీ సాధించారు. రాష్ట్రంలోనే 35 ఏళ్ల చిన్నవయసులోనే ఎంపీగా విజయం సాధించారు. తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారు.

తండ్రి అండా.. శ్రీధర్‌బాబు ఆశీస్సులు..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ గెలుపొందే సీటుగా భావిస్తూ వచ్చారు. బీఆర్ఎస్ నుంచి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, బీజేపీ నుంచి నేతకాని సామాజికవర్గానికి చెందిన గోమాసె శ్రీనివాస్ పోటీలు నిలిచారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు నేతలు వలసలు వచ్చారు. దీంతో కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయం చేస్తూ, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబు, వంశీకృష్ణ తండ్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అన్నీ తామై చూసుకుని విజయతీరాలకు చేర్చారు. బీజేపీ అభ్యర్థి సరైన ప్రచారం చేయకపోయినా ప్రజలు సైలెంట్ ఓటు వేశారు. అయితే, పార్టీ శ్రేణులను సమన్వయం చేసే నేతలు లేకపోవడంతో విజయానికి చేరువలోకి వచ్చి చతికిలపడ్డాయరని బీజేపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంపీ అభ్యర్థి విజయం కోసం సమన్వయంతో ముందుకు సాగారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



భూపాలపల్లి రూరల్: గొర్లవీడులో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కడియం కావ్య విజయం సాధించడంపై భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాంనేని రవీందర్ ఆధ్వర్యంలో నాయకులు టాపాసులు కాల్చి, రంగుల జల్లుకొని, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంబరాల్లో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చిట్యాల: వరంగల్ ఎంపీగా కడియం కావ్య గెలుపుతో మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, నాయకులు సత్యం, కోక్కుల సదానందం, గంగాధారి రవీందర్, చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్, నాజర్, ఆకుల ఆదిరెడ్డి, రవీందర్, సర్వ శరత్, అల్లం రాజు, ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపొందడంతో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్, సీనియర్ నాయకులు సూదనబోయిన ఓంప్రకాశ్, కాటం సదయ్య, పుట్ట రవి, సాదు భిక్షపతి, జోరు కుమారస్వామి, మార్త రమేష్, ఈర్ల శ్యామ్, ఓమాజీ, పకిడే రాజు, యాక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశికృష్ణ విజయం సాధించడంతో మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు లింగమల్ల దుర్గయ్య, తాటి లచ్చయ్య, ముక్కెర రాజమల్లు, సిడెం బాపు, తాటి పోషయ్య, శ్రీరాం రాజబాపు, వేముల మధుకర్, దామెరకుంట తిరుపతి, లింగమల్ల రాజు, కొండా సుమన్, లక్ష్మన్, రాజయ్య, విజేందర్, రజాకర్ తదితరులు ఉన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కేంద్రంలో పెద్దపల్లి పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు బాణాసాంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఎంపీటీసీ మమత తదితరులు ఉన్నారు.

కాటారం: పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపొందడంతో మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, నాయకులు తెప్పెల దేవేందర్‌రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, చీమల వెంకటస్వామి, అంగజాల అశోక్, కొట్టె ప్రభాకర్, కడారి విక్రమ్, కుంభం స్వప్న, చీమల రాజు, ఎలుబాక సుజాత, మంత్రి నరేశ్, కిరణ్, భూపెల్లి రాజు, శశి, రమేశ్‌రెడ్డి, కుమ్మరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో..



కొత్తపల్లిగోరిలో..



రేగొండలో..



చిట్యాలలో..



మహాముత్తారంలో..

కొత్తపల్లిగోరిలో షూటింగ్ సందడి



షూటింగ్‌లో పాల్గొన్న ఆర్టిస్టులు

రేగొండ(కొత్తపల్లి గోరి): కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ప్రైవేట్ ఆల్బమ్ షూటింగ్ సాగడంతో గ్రామంలో సందడి నెలకొంది. మంగళవారం గ్రామానికి చెందిన ఆవుల పవన్ ఆధ్వర్యంలో గ్రామంలో సెట్ వేసి పాటను షూట్ చేశారు. స్థానికులంతా గ్రామంలో చిత్రీకరించిన సన్నివేశాలను ఆసక్తిగా తిలకించారు.